శకేశాశివా । కృత్తివాస । యేకాంగవీరాభవా।లోకాలోకములనవలోకనముజేశేటి । శ్రీకరచారిత్రచిన్మయమూర్తి।దహ।రాకాశకేశాశివా।కృత్తివాస । యేకాంగవీరాభవా॥౫॥

శివజీవైక్యసమాధియోగముసదా । శ్రీశాంభవీదృష్టియున్ । భువనభ్రాంతలేనిమానసము- సంపూర్ణప్రభోధంబునే । నవలంబించెటిసూత్రమున్ దెలిపిబ్ర । హ్మానందమున్ బొందనీ । స్తవరాజంబుపఠింపజేయుమభవా । దాక్షాయణీనాయకా । పంచదశీ దీక్షాదిసుఖదాయకా । సాక్షాత్కరించినాసన్నుతివినుమయ్యా ।అక్షీణకరుణాకటాక్షమృత్యుంజయ॥ దాక్షాయణీనాయకా । పంచదశీదీక్షాదిసుఖదాయకా॥౬॥

క్షీరాంభోనిధిమధ్యమందుజగముల్ క్షీణాకృతింజెందను । స్సారంభైప్రభవించినట్టివిషమున్ । సంరంభివై మ్రింగియప్పారావారము శుద్ధిజేసి సురలున్ బ్రహ్మాదులున్ మెచ్చగా । వీరావేశముతోడవెల్గినమహావిద్యాధరాశ్రీకరా । ప్రమదాధిపవిశ్వంభరామందిరా । సద్యోజాతముఖసంవిత్స్వరూపక । ఖద్యోతశతకోటికాంతిగలిగినమహా । విద్యాధరాశ్రీకరా। ప్రమదాధిపవిశ్వంభరామందిరా॥ ౭ ॥

శ్రీనాథాదిగురుత్రయాన్వితమహా । చిత్పీఠమధ్యాసనా । శీనుండౌనిసుహృత్సరోరుహమునన్ చింతించిధన్యాత్ములై । నీనామాక్షరముల్ జపించుమునులన్ నిత్యప్రసన్నుండవై । జ్ఞానానందులజేసినట్టివిమలా। జ్ఞాంభోజపుష్పంధయా । ఫణికేయూరా । జ్ఞానదినకరోదయా । దంభోళినరలోక తారకరూపక । శంభోమదితమాంగకుంభిచర్మాంబర । అంభోజపుష్పంధయా । ఫణికేయూరజ్ఞానదినకరోదయా ॥౮॥

దారిద్ర్యాంధతమిస్రచండకిరణాదర్పోగ్రసంశోషణా । మారీస్ఫోటకదుష్టభూతశమనామాంగల్యచారిత్రసం। సారాసారవికారసాగరములో। జన్మించియున్నానునా । నేరంబెల్లశమించిమోక్షపదమున్। నిర్మించిగోత్రేశ్వరా । జగదీశ్వరనీలలోహితశుభకరా । కర్మసూత్రముచేతకడుభీతినొందితి । మర్మమెల్లనుదెలిపిమన్నించి । సుఖములు । నిర్మించుగోత్రేశ్వరా । జగదీశ్వరా । నీలలోహితశుభకరా॥౯॥

ఘనతన్ పాశుపతాస్త్రసాధనముచే । కాలాగ్నిరుద్రుండవై । యనలాక్షజ్వలితాననంబునమరన్ । అత్యద్భుతాకారమై । యానిలానంధకదైత్యునిన్దునిమిదం । దాత్రిదివ్యలోకంబులన్ మనుబ్రహ్మాదులబ్రోచినావు

పమై । బరగుచుయీనామం ॥ సౌ ॥ ౨॥ బిందునాదచిత్కళాతీతరూపమై।
యెందుజూచినగాని । వెలుగుచుయీనామం ॥ సౌ ॥ ౩ ॥అండపిండాండ
బ్రహ్మాండగోళములందు । నిండిపరిపూర్ణమై । యుండుచుయీనామం ॥
సౌ ॥ ౪ ॥ తత్వమస్యాదిమహావాక్యరూపమై। తత్త్వార్థసారమై।యుం
డుచుయీనామం ॥ సౌ ॥౫॥ అంతర్బహిర్మధ్యలక్ష్యార్థములుగల । శాం
తులైనవారిధనముయీనామం ॥ సౌ ॥ ౬ ॥ పరమహంసతత్వపారీణులై
నట్టి । పరమమునులకుపెన్నిధానమీనామం ॥ సౌ ॥౭ ॥ జాగ్రదాద్యవస్థ
లకుసాక్షిరూపమైపుగ్రకర్మంబులనణచుయీనామం ॥ సౌ ॥ ౮ ॥ ఆరుచ
క్రములకు । నాధారరూపమై । మేరుచక్రమునందు । మెరయుచుయీనా
మం ॥ ౯ ॥ ప్రకటపరాపర । ప్రకృతులకంటక । సకలకతేజమై వెలుగు
యీనామం ॥ సౌ ॥ ౧౦ ॥ అమృతపానముచేతదనరినసురలకు । అమృ
తస్వరూపమైయుండుయీనామం ॥ సౌ ॥ ౧౧ ॥ జననపాలనవిలయ
వ్యాపారములుగల । ఘనమాయాలీలచేనెనయుచుయీనామం ।సౌ ॥౧౨ ॥
మూడుదైవములకు । మూలమైవిలసిల్లి । మూడువిడచినవారి। ముదముయీ
నామం ॥ సౌ ॥ ౧౩ ॥ వేదశాస్త్రములకు । నెరుగబడకమహా । బోధ
స్వరూపమైవెలయుయీనామం ॥ సౌ ॥ ౧౪ ॥ పంచాగ్నివేంకట। పరమ
గురురూపమై । చెంచురామకవినియేలుయీనామం ॥ సౌ ॥

జంఝోటిరాగం- ఆటతాళం.

రామబ్రహ్మానందరసముపానముజేశి । రంజిల్లుచుండరవోజీవా।
కామక్రోధాదులఖండించినీవాత్మారాముడవైయుండువోజీవా॥ రామ॥౧
యిరువదినాలుగు । వీధులుగలిగిన । పురముకన్నులజూడువోజీవా । పర
మహంసనుమెక్కిపరమబ్రహ్మానంద। గురికల్గిజపియించువోజీవా॥రామ॥
౨॥ పశ్చిమబిళములోపలనిదురజెందుచు । నిశ్చలముగనుండువోజీవా ।
ఆశ్చర్యకరమైనఅపరాప్రకృతియొక్క । దుశ్చేష్టలుడిగించువోజీవా ॥ రా
మ॥ ౩ ॥ రెంటినొక్కటిజేశి । రేయుంబగలుమూడో , కంటిచేతజూడు
వోజీవా । మింటికిపైనుండి । మెండుగామ్రోగెటి । ఘంటానాదమువిను
మువోజీవా ॥ రామ ॥ ౪ ॥పదియారుగుర్రముల । పశిడిరధముత్రొదు।
కదలకుండగబట్టువోజీవా । పదినూర్లచంద్రులభాశిల్లజేశెటి, సుదతినిగూ
డుమువోజీవా ॥ రామ ॥ ౫ ॥ అండపిండాండబ్రహ్మాండగోళకములనుం
డెటిపురిజూడువోజీవా ॥ పండువెన్నెలబయలునిండివెల్లుచున్నపుండరీ

మృతపానమును జేసిన ధీరుడు అమరేంద్రుండని యెంచవయా। అమృతరసము వర్జించినదుష్టుడు। అతికామకుడని పల్కవయా॥ బ్ర ॥ ౪ ॥ గురువులగుణములు యెంచినహీనుని। గుణముప్రవణంబని తెలియవయా। గురువులగుణములుసన్నుతిజేసిన। గుణుడు గురుండని యెరుగవయా ॥ బ్ర ॥ ౫ ॥ ప్రతినిమిషమునుతన్మయమొందని। మతిదుర్గతిగానిదలచవయా। ప్రతినిమిషమునుతన్మయమొందెటి। మతిసద్గతియనిపొందవయా ॥ బ్ర ॥ ౬ ॥ వేంకటగురువరునమ్మినసుమతియు। వేదాంతియునని జెప్పవయా। వేంకటగురుదూషకుడగుపతితుడు। యమపురాంత్రియని చాటవయా ॥ బ్రహ్మము నెరిగినధన్యుడు ॥ ౭ ॥

యిందుస్థాని కాపిరాగం- రూపకతాళం.

గురుమంత్రదీక్షగోరిము క్తినొందరా। జీవా। గురుమంత్రదీక్షగోరిముక్తి ॥ పురములనుమూటినిగహించి। ఘ్రాణదృష్టినిజూడరా। పరమహంసనుగూడరా। కర్మబంధమువిడనాడరా జీవా ॥ గురు ॥ ౧ ॥ మండలములు మూడుగడచి। మనసులయముజేయరా। అండముభేదించరా। యమృతాంగనువరియించరా జీవా ॥ గురు ॥ ౨ ॥ రెండునొక్కటిజేసిజ్యోతిర్మండలమునుజూడరా। పండువెన్నెలగోరరా। బ్రహ్మాండడిబిళముదూరరా జీవా ॥ గురు ॥ ౩ ॥ పంచవహ్ని వేంకటగురుపాదపద్మమునమ్మరా। వాంఛలుయికజాలురా। లోకవాసనసీకేలరా జీవా ॥ గురు ॥ ౪ ॥ చెంచురామకవివిసేకుచిత్తచలనమేలరా। పంచవన్నెలుపిడువరా। నిష్ప్రపంచయోగముబూనరా జీవా॥ గురుమంత్రదీక్షగోరిముక్తినొందరాజీవా ॥

కల్యాణిరాగం- ఆదితాళం.

జీవాయీదోవా। గనుటకుగురుశేవజేయగలేవా। యీవసుంధరసలిలపావకగగనముల్। యేవిభుకృతమున వెలుగుచున్నవో చూడు। భావములరసీవుం। మరిసీ। తావుదెలియలేవు। భువనా। భావమైనపరిపూర్ణభోధచే। నీవుదెలియవలెనిశ్చలమనమునవో ॥ జీవా॥ ౧॥ చంద్రాంశుసోమమండలములు రెండునొకటిజేయరా। అండపిండాండబ్రహ్మాండములనువ్యాప్త। కుండలీస్థానమున। కుదురుగనున్నవి। నిందుమనసుజేసీ। నీవా। మండలమునుదాశ। విలసదఖండచిన్మయానందయోగమున। నుండిచూడవలెనుపరతిసుఖమునుగని ॥ జీవా ॥ ౨ ॥ రేపేదుభూములుదాటియుపద। యేడిటెనీవేడరా। మూడుపురములవూలముగురుతెరిగి।

వై । నిర్గుణసమాధిలో ॥పరంజ్యోతి॥ ౮ ॥మేరుశిఖరమునందు మెరసిన వేంకట । నారశింహగురునాథుని సేవించి ॥పరంజ్యోతి॥ ౯ ॥ పంచకోశములవిడచి । బ్రహ్మకోశమునందు । వెంకురామకవికి ।జీవనదీపమైన।పరంజ్యోతిని చూడరా ॥ ౧౦ ॥

## ఆరభిరాగం-ఆదితాళము.

రామాఘనకామా । దుల తామసములశమియింపవయ్యావో ॥రామాఘనకామా ॥ భూమినఖిలమై శ్వానరముఖనిజ ।భూతనులను గెల్చి।గురునిమ మెల్లదాల్చి । గురిడెల్చి । గుణతతని గాల్చివో ॥రామా॥ భానుసోమరంధ్రంబుల రెంటినిబంధనంబుజేసి । విజ్ఞానసతనిగడిశి । మతిడీశి। పరమందుప్రవేశివో ॥రామా॥ ౨ ॥ జన్మమరణముల జెందనీరుపము । చదువుజదవవయ్యా । యికజన్మమెందుకయ్యా । వినుమయ్యా పరికించవయ్యావో ॥రామా॥ ౩ ॥గసుడగమనశివ ధాతలకివ్వలిపరమ పదముగాంచి । ప్రణవరవమువదిలాలించి । ధ్యానించి । లక్ష్యానక్షముంచివో ॥రామా॥ ౪ ॥యిరువదొక్కవేలారుశతంబుల । విమలజపమునిలిపి । ఫణిపరుని నిదురదెలిపి। మదినిల్పి । కిశమొందుగల్పివో ॥రామా॥ ౫ ॥మూడునదులునొకవిధమున గలశిన । ముక్తినిలముజేరి । పదియేడుగిరులమీరి । దవినూరి । బయలందుజెరివో ॥ రామా ॥ ౬ ॥ పంచవహ్ని వేంకటగురునాథునిపదమునమ్మవయ్యా ।పరవాంచ లెందుకయ్యా । పదవయ్యా । పూజించవయ్యావో ॥రామా॥ ౭ ॥ వెంచురామకవిననెడియహంకృతి జెందనేలనయ్యా ।గురిమించిచూడవయ్యా । యిదిమాయాసంసారమయ్యావో ॥రామా॥౮ ॥

## ధన్యాశిరాగం - అటతాళం.

పరిపూర్ణ భావము పొందగలేని । యరుకయేలరాజీవా । పురవైరిరమాపతివాణీసతీవరుల । స్ఫురము లొక్కటిజేశి ॥ పరి ॥ ౧ ॥ ఆకాశాదిభూతాతీతంబై నిరాకారంబైన పదవిలో ॥ పరి ॥ ౨ ॥ బ్రహ్మాండబిళంబున దూరుచుపర । బ్రహ్మతైక్యసమాధిలో ॥ పరి ॥ ౩ ॥ నిరుపాధికమై । నిష్కారణమైచిర । తరమైయొప్పిన దేశమున ॥ పరి ॥ ౪ ॥ పంచాగ్నులపెంకట దేశికునినుతియించి । పదములుపూజించి ॥ పరి ॥ ౫ ॥

## ఆహిరిరాగం - ఆదితాళం.

యెరుకమరపులను యెరిగెడియరుకను నేనూ। బ్రహ్మేంద్రజనాదన । పురహరాదినిజరూపంబులు గానా । కాలత్రయమందున । నిరు

పహానమై నిర్విశేషమై । నిర్వికల్పమై పరిపూర్ణుండనై । బరగ త్రిగుణ
ములుగలిగినమూల । ప్రకృతికిఁ డను సుఖినై యున్నాడను ॥ యెరుక ॥ ౧॥
జాగ్రదాద్యవస్థాత్రయసాక్షినేనూ । మహావాక్యములనుహేతువులు । చంద్ర
సూర్యవైశ్వానరాదీప్తులు గానూ । సకలేంద్రియవృత్తుల । నిగ్రహించికా
మాదుల గెలిచియు । నిశ్చలంబుగా బుద్ధినిని లిపియు । విగ్రహాది మానంబు
నువిడచిన । వేదవిదుల కనువై యున్నాడను ॥ యెరుక ॥ ౨ ॥ సర్వవేద
సారార్థ జ్ఞానము నేనూ । జడమును క్షణముయు బగు । సకలలోకములు నిఖిల
శాస్త్రములు గానూ । లక్ష్యార్థము నేనై । నిర్వికారముగ పంచభూత
ముల । నిర్మలుండనై మాయచు నెప్పుడు । సర్వ సర్వ విహీనులకు వారికి ।
సత్యమైనగతినై యున్నాడను ॥ యెరుక ॥ ౩ ॥ స్వప్రకాశ పరమాత్మా
రాముడ నేనూ । సాకారవిలాస సంసారాత్యకాదిగుణధర్మవికారము గానూ ।
సర్వంబును నెఱుగుదు । స్వప్రకాశకుడనై యెల్లప్పుడు । దేశకాలనియమం
బులులేకను । అప్రమేయ ప్రకృత్యాతీత ఖండరూపముతో నున్నాడను ॥
యెరుక ॥ ౪ ॥ పంచవహ్ని వేంకట గురురూపము నేనూ । అపరిచ్ఛిన్నుం
డను । పంచకోశములు నంటనియము గానూ । చిన్మాత్రుండగునను । గాం
చి సమరసజ్ఞాననిష్ఠులై । కర్మయోగములు వదలినవారికి । గాంచి సచ్చిదానంద
మయుడనై । చెంచు రామికవి నేలినవాడను । యెరుక ॥ ౫ ॥

జంఝూటిరాగం - రూపకతాళం.

సకలభువనములకు నేను । సాక్షినై యున్నానురా । సకలపుణ్యపా
పకర్మసహితుడను గానురా ॥ సకల ॥ కేశవ శివ విధిముఖ ప్రకాశమే నా ప్ర
కృతిగా । యేశాస్త్రములవల్ల నన్నెరుగుట దుర్లభమురా । కోశముల
నువిడచి । మోక్షకోటరమున జూడరా ॥ సకల ॥ ౧ ॥ వాఙ్మనముల చేతన
నన్ను । వర్ణన జేయరామురా । చిన్మయస్వరూపుడను నిర్గుణమున్నడు గాను
రా । తన్మయత్వమునఁ బొందె । ధర్మశాస్త్రము జదువరా ॥ సకల ॥ ౨ ॥
యెప్పుడు నొకరీతిగాను । వెలుగుచున్నానురా । చప్ప చూప ధ్యానము
జేయు । శక్తు దేవడు లేడురా । కప్పియున్న మాయ దొలిగె । జ్ఞానదృష్టిని
జూడరా ॥ సకల ॥ ౩ ॥ సచ్చిదానందరూపుడనై । శాంతమై యున్నాను
రా । స్వచ్ఛమైన శాంభవితో । సాధనంబు జేయరా । వచ్చి మరల జన్మమొం
దె । సాధనంబు మానరా ॥ సకల ॥ ౪ ॥ సత్వరజస్తమోగుణాత్మశక్తికి
నాధుడనూ । తత్వములకు నెల్ల నేనా । ధారమైయున్నానురా । తత్వమ

చివగ్నించు । కష్టయోగము చేతకార్యమేమయ్యా ॥ అవి ॥ ౨ ॥ ఆకారము
లుగాక రాకపోకలులేక । చీకటి వెలుతురుగా కున్నదయ్యా । యేకరూపం
బగుచు యేకాలముకున్నైన । శోకమోహంబులు జెందలేదయ్యా ॥ అవి ॥ ౩ ॥
నిరుపమానందమైనట్టి దేహంబయ్యు । నుడుకమురుప్పులేక వెలుగుచున్నదయ్యా
పరమపదమును లేదు బ్రహ్మలోకములేదు । సురవైకుంఠలోకంబు పొందలేదయ్యా
అవి ॥ ౪ ॥ నిరతిశయానంబగుచు నిష్కళంకముతోడు । మరింబంధనము లెప్పుడు
మరిపొందవయ్యా । స్ఫురియించుటకు నెప్పుడు తెరమగాకను । జగద్భరిత
మైయున్న దిపాలించవయ్యా ॥ అవి ॥ ౫ ॥ యేనియమములున్న యేమిసా
ధనలున్న । దానిమాయాబుద్ధిదరి తెలియదయ్యా । జ్ఞానమును అజ్ఞాన
ములేదు స్మృతిలేదు । దానికేవిభ్రాంతిబూనలేదయ్యా ॥ అవి ॥ ౬ ॥ పం
కోశంబులకు ప్రణవనాదంబునకుమించి వెలుగుచునుండు నెంచవలేదయ్యా
పంచాగ్ని వేంకటపరమార్యకృప గల్గి చంచలత్వము మాని సేవించవయ్యా ॥

తోడిరాగం - రూపకతాళం.

యెరుక కలిగిబాధ జేసే యోగమేలరా । జీవా యోగమేలరా । యె
రుకసత్యమన్న బోధవ్యసనమానురా ॥ ౧ ॥ బంధమోక్షములు రెండు ప్రా
కృతంబురా । అంధుడై విభ్రాంతినొందెదేయోగమేలరా ॥ యె ॥ ౨ ॥ కర్మ
నేత్రకళను సంపన్న । జ్ఞానమేలరా । కర్మరహితమైన వెనుక । కలుషమేది
రా ॥ యె ॥ ౩ ॥ ముదురు తెలతెరిగితేను మోహమేలరా । కదలకున్న బయ
లులోన । కన్నువేయరా ॥ యె ॥ ౪ ॥ షోడశాక్షరముల గురుషుసులభమా
నురా । మూడుశరీరంబులకును మూలమేదిరా ॥ యె ॥ ౫ ॥ నేను లేని సమయ
మందు నీవు లేదురా । నేను నీవు గల్గియున్న నిజము లేదురా ॥ యె ॥ ౬ ॥ పం
చవంహ్నివేంకటార్యపదమునమ్మరా । చెంచురామకవిసటంచు శరణు బొం
దరా ॥ యె ॥ ౭ ॥

యిందుస్తాని బంగాళాటిరాగం - అటతాళం.

పరిపూర్ణమైనట్టిబయలూ । యెరిగితేవింతయిది నీకు మేలూ । ప
రిపూర్ణమైనట్టిబయలూ ॥ యెరుకమరుపులు లేక । యెరుగతరము గాక ।
నిరుపమానంబగుచు నిలచియున్నది చూడు ॥ పరి ॥ ౧ ॥ సిలపీతాదివర్ణము
లు గాకను జగ । జ్జాలమంతయు నిండి వెలుగుచున్నది చూడు ॥ పరి ॥ ౨ ॥ ఆకా
శాదిభూతములలోన వెలుపల । యేకస్వరూపమై వ్యాపించినది చూడు ॥ ప ॥
౩ ॥ మొదలు నడుమ లేక గోచరంబును గాక । కదలక పరిపూర్ణమై యున్నది

